# వీక్షణం

## సాహితీ గవాక్షం

### సమావేశం-5

వీక్షణం ఐదవ సమావేశం జనవరి 12న తల్లాప్రగడరామచంద్రరావుగారింట్లో రసవత్తరంగా జరిగింది. పిల్లలమఱ్ఱి కృష్ణకుమార్



అధ్యక్షతవహించిన ఈసమావేశంలో సిలికాన్ వేలీలోని లోని సాహితీవేత్తలు మరియు సాహితీప్రియులు తమ కుటుంబసభ్యులతో పాల్గొన్నారు.

మధుప్రఖ్య 'సాహిత్యం - వ్యక్తిత్వవికాసం' అనే అంశంపై కీలకోపన్యాసం చేసారు. కొత్తపంథాలో సాగిన ఈ ఉపన్యాసంలో మనిషి జీవితంలో సాహిత్యం యొక్క ప్రాముఖ్యతను విశదపరిచారు. సాహిత్యం ఒక ఇంజక్షన్లాంటిదని, మనిషి గుర్తుంచుకునే మంచిమాటలన్నీ సాహిత్యానికి సంబధించినవేనని చెప్పారు.జీవితంలోజరిగిన ముఖ్య అనుభూతులు, సంఘటనల వెనుక సాహిత్యం తప్పక ఉంటుందని వివరిస్తూ బాల్యంలో తల్లిపాడే జోలపాట, పెళ్ళిలోని భాజాభజంత్రీలు మొదలైనవాటిని ఉదాహరణలుగా పేర్కొన్నారు.



మనిషికి, పశువుకి స్పష్టంగా కనిపించే తేడా సాహిత్యంఅన్నారు.

మనకు ఎంత ఇష్టమైన వంటకాన్ని పదేపదే తింటే మొహం మొత్తుతుందనీ, కానీ ఇష్టమైన సాహిత్యాన్ని ఎన్నిసార్లైనా చదవడమో, వినడమో, లేదా చూడటానికి ఇష్టపడతామన్నారు. దృశ్యం, శ్రవణం, ఇంకా అనేక హంగులు మిళితమైన సినిమా మనకు

లభ్యమైన ఒకమహత్తర సాహిత్యమంటూ తనదైన శైలిలో మధ్యమధ్యలో చమక్కులు, చురుక్కులు విసురుతూ సభికులను రజింపజేసారు.సాహిత్యం ఒకవైరస్లా లియకుండా సంఘంలోకి ప్రవేశించి మనల్ని ప్రభావితం చేస్తున్నదని చెప్పుకొస్తూ రామాయణ కావ్యాన్ని గుర్తు చేసారు.

ఈ సమావేశంలో వైవిధ్యంగా సభికులు ఒక్కొక్కరు తమను ప్రభావితం చేసిన పద్యాన్ని, మనిషిని, సంఘటనని, కథని, లేదా నవలని క్లుప్తంగా సమీక్షించారు.



ఎప్పటిలాగే కిరణ్ ప్రభ గారు 'సాహితీక్విజ్జు 'లో మెదడుకు పదును పెట్టే ప్రశ్నలను (తెలుగులోఅచ్చుఅయిన మొట్టమొదటి పుస్తకం - సమాధానం 'బైబిల్ ', Alex Haley రాసిన Roots కితెలుగుఅనువాదం - సమాధానం 'ఏడుతరాలు 'మొదలైనవి) అడిగారు.

ఈసారిసభలో పిల్లలు పాల్గొనడం ఒకవిశేషం.ఏడేళ్లబాలిక తుర్లపాటి అమృత 'గణనాయకాయ, గణదైవతాయా...' పాటను మధురంగా ఆలపించింది. అలాగే విజాపురపు సంధ్య కర్ణాటక సంగీతంలోని కొన్నికీర్తలను ఆలాపించింది.



విన్నకోటవికాస్, శ్రీచరణ్, పుల్లెలశ్యాంసుందర్, తల్లాప్రగడరావు, తమ స్వీయకవితలను చదివి వినిపించారు.

సమావేశంలో చివరగా కిరణ్ ప్రభ గారు తాను ఆరోజు ఉదయం టోరీ రేడియోప్రోగ్రాంలో ఆంధ్రప్రదేశ్రాష్ట్రగీతం 'మాతెలుగుతల్లికిమల్లెపూదండ ' రచయిత 'శంకరంబాడిసుందరాచార్య ' పై జరిపిన ప్రసంగంలోని కొన్నివిశేషాలని పంచుకొన్నారు.

భోగిపండుగ సందర్భంగా రావుగారి సతీమణి జ్యోత్స్నగారుపులిహోర, గారెలు, పెరుగన్నంలాంటి రుచికరమైన పదార్థాలని అందించారు.



ఫిబ్రవరినెల విక్షణం సమావేశం తాటిపాముల మృత్యుంజయుడు ఇంట్లో జరుగుతుందని ప్రకటించారు.

●●●